క్లుప్తంగా

స్వచ్ఛంద సేవలకు సహకరించాలి



నర్సంపేట : స్థానిక సమస్యలు, స్వచ్ఛంద సేవలకు సహకరించాలని ఏసీపీని పట్టణానికి చెందిన తెలంగాణా స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ప్రతినిధులు ఏసీపీ కిరణ్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు ఆ సమాఖ్య ప్రతినిధులు స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకుడు కోట డేవిడ్, ఏఎస్‌ఆర్ సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, స్వేచ్ఛశ్రీ సంస్థ నిర్వాహకురాలు మైస వసంత, వలంటీర్ రాముసేవక్, తదితరులు పాల్గొన్నారు.

జీపీలో డీపీఓ తనిఖీ



దుగ్గొండి : మండలంలోని బంధంపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కల్పన శుక్రవారం తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పరిధిలోని నర్సరీని పరిశీలించారు. ఎన్ని బ్యాగుల్లో విత్తనాలు వేశారు, ఇంకా ఎన్ని బ్యాగులు నింపాలనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మండల పంచాయతీ అధికారి మోడెం శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ అందజేత



పర్వతగిరి : మండలంలోని కొంకపాక గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ వాసవీ క్లబ్ వనిత ప్రతినిధులు శుక్రవారం స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఏ.భిక్షపతి, సీనియర్ ఉపాధ్యాయుడు విశ్వనాథశర్మ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే వారిలో అత్యధికులు పేదలేనని, వారికి స్నాక్స్ అందించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు పుల్లూరు సుమతి, కార్యదర్శి ఆరం జ్యోతి, కోశాధికారి కల్పన, సభ్యులు హైమావతి, అన్నపూర్ణ, రత్నమాల, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకట్రాం నర్సయ్య, కృష్ణమూర్తి, కుమారస్వామి, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, సతీశ్, రవీన, లలిత, మమత పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై డీపీఓ, ఎంపీఓలకు ఫిర్యాదు

పర్వతగిరి : మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ పంచాయతీ కార్యదర్శిపై డీపీఓ, ఎంపీఓలకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఇస్లావత్‌తండా గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మూడు రెడ్యకు, అజ్మీర కళకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కొన్నేళ్లుగా పని చేస్తున్న రెడ్యను అవసరం లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీ విధులకు సరిగా హాజరు కాకుండా సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పేద కుటుంబానికి సాయం



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన యాదగిరి అశోక్ కుటుంబం పేదరికంతో ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి రూ.10 సాయం చేశారు. ఈ మేరకు ఆయన డబ్బును స్థానిక నాయకులు అల్లం మర్రెడ్డి, కందికొండ రాజ్‌కుమార్, ఎంబాడి మహేందర్, నాంపల్లి రమేశ్, ఎనబోతుల కమలాకర్, చాడ ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో అశోక్‌కు శుక్రవారం పంపించారు.

పరామర్శ

నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన సార సాంబయ్యను అతడి తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందిన క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం సాయంగా అందించారు. సాంబయ్య తల్లి అకాల మృతి బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు అల్లె రవి, బండారి రమేశ్, మోటూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : ర్యాలీ తీస్తున్న నాయకులు



ఖానాపురంలో..



నల్లబెల్లిలో..



‘కేంద్రం’ తప్పుడు విధానాలు వీడాలి

కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాలు వీడాలని రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నర్సంపేట, నల్లబెల్లి, నెక్కొండ, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం, గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాల్లో సీపీఎం, సీపీఐ, పీడీఎస్‌యూ, న్యూడెమోక్రసీ, రైతు, కార్మిక సంఘాలతోపాటు బీఆర్‌టీయూ, తదితర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించారు. నిరసన తెలిపారు. ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కేంద్రం అన్ని వర్గాలకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తోందన్నారు. పేదలను దోచి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చుతోందని తెలిపారు. రానున్న పార్లమెంటు, ఇతర ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కోరారు.

–సాక్షి నెట్‌వర్క్



పర్వతగిరి : రాస్తారోకో చేస్తున్న నాయకులు



దుగ్గొండి: గిర్నిబావిలో..



సంగెంలో..



గీసుకొండ : యూనియన్ బ్యాంకు వద్ద..



చెన్నారావుపేటలో..



నెక్కొండలో..



వర్ధన్నపేటలో..

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం



కళాశాలలో సీఐతో ప్రిన్సిపాల్, సిబ్బంది

నర్సంపేట : శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని సీఐ రమణమూర్తి తెలిపారు. పట్టణంలోని డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. కళాశాల పరిసరాల్లో ఏర్పడే ఇబ్బందుల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడారు. కళాశాలలో, పరిసరాల్లో ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యార్థుల భద్రత కోసం ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కళాశాలలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఏ కార్యకలాపాలు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, డాక్టర్ బి.విష్ణుకుమార్, డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, ఎం.శైలజ, డాక్టర్ జే.లకన్‌సింగ్, ఎం.నరేందర్, డాక్టర్ పూర్ణచందర్, బి.రమేశ్, జి.ప్రసూన, ఆర్.కుమారస్వామి, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



గీసుకొండ : మండలంలోని రౌడీషీటర్లకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి.బాబూలాల్ శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెదలాలని చెప్పారు. శాంతిభద్రతల సమస్యలను సృష్టించొద్దని, భూవివాదాల్లో పాల్గొనవద్దని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, తదితర సూచనలు చేశారు. ఎలాంటి సమస్యలు సృష్టించినా పీడీ యాక్ట్‌ను ప్రయోగించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీపీ, సీఐలను కలిసిన సీనియర్ సిటిజన్లు



నర్సంపేట : ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీనియర్ సిటిజన్లు



రాయపర్తి : ఎస్సైని శాలువాతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట : ఇటీవలే విధుల్లో చేరిన సందర్భంగా ఏసీపీ కిరణ్‌కుమార్‌ను, సీఐ రమణమూర్తిని స్థానిక సీనియర్ సిటిజన్లు శుక్రవారం వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఏసీపీకి, సీఐకి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమాల్లో నల్ల మనోహర్‌రెడ్డి, ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, రామారావు, ఎం.లక్ష్మణ్‌బాబు, వడ్లకొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, రామగోని సుధాకర్, పాగుళ్ల భూపాల్, ఒంటేరు మల్లయ్య, దొంతి రాజిరెడ్డి, సాంబశివరావు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

రాయపర్తి : ఎస్సై వడ్డె సందీప్‌కుమార్‌ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సన్మానించారు. ఆయన ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తొలుత మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మచ్చ రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ కుంట రమేశ్, నాయకులు మాచర్ల ప్రభాకర్, కోతి వీరన్న, గారె ఉప్పల స్వామి, మహ్మద్ రఫీ, బాషబోయిన సుధాకర్, చందు లింగయ్య, బక్కతట్ల సాయిలు, నాగుల రాంబాబు, ఎస్కే.రఫిక్, పూజారి సాగర్, రియాజ్, నవీన్, ప్రవీణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : ఎంపీడీఓను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

ఎంపీడీఓకు..

చెన్నారావుపేట : ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన బండి గోవింద్‌రావును ఎంఈఓ రత్నమాలతోపాటు ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, ఏపీఎం ఈశ్వరయ్య, ఐకేపీ సిబ్బంది శుక్రవారం సన్మానించారు. తొలుత ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉమాశంకర్, అశోక్, స్వప్న, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

వదంతులను నమ్మొద్దు

నర్సంపేట రూరల్ : చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దని టౌన్ సీఐ రమణమూర్తి కోరారు. ఆయన మీడియాతో మాట్లాడారు. సర్కిల్ పరిధిలో అలాంటి ఘటనలేవీ జరగలేదని చెప్పారు. వేసవి కాలం సమీపిస్తున్న క్రమంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఇళ్లకు తాళం వేసి దూర ప్రాంతాలకు వెళితే, అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.60 వేల విరాళం



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఎస్‌ఆర్‌ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం రూ.60 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన స్వగ్రామమైన నేపథ్యంలో ఆలయానికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన్ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు సంది అమ్మి దేవేందర్‌రెడ్డి, గాడిపెల్లి రాములు, కేతమ్మ, యాకయ్య, గడిపెల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

‘అశోక్, గోపన్నలను కోర్టులో హాజరుపర్చాలి’



నిరసన తెలుపుతున్న నాయకులు

నర్సంపేట : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకుడు గోపన్నలను కోర్టులో హాజరుపర్చాలని జిల్లా నాయకులు నున్న అప్పారావు, మొగిలి ప్రతాప్‌రెడ్డి, ఎలకంటి రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, నాయకులు గోపన్న, పుల్లన్నలను బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ న్యూడెమోక్రసీని లక్ష్యంగా చేసుకొని ఏజెన్సీలో కూంబింగ్‌లు చేయిస్తోందని ధ్వజమెత్తారు. కూంబింగ్‌లను ఆపివేసి అరెస్టు చేసిన నాయకులను కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ప్రజలు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు గట్టు కృష్ణ, సుమన్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల కుమార్, ఏఐకేఎంఎస్ డివిజన్ సహాయ కార్యదర్శి భీమగాని మల్లయ్య, నాయకులు మధు, రాజు, రవి, దేవేందర్, బుర్ర వీరస్వామి, సాంబయ్య, పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు రవి పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నేడు (శనివారం) ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మోతె కళావతి అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

రైతులు వాహనాన్ని వినియోగించుకోవాలి

ఐనవోలు : రైతులు పండించే పంటలను మార్కెట్‌కు తరలించేందుకు నాబార్డు, సహాయ సోషల్ సర్వీస్ సేవా సొసైటీ సహకారంతో అందించిన వాహనాన్ని వినియోగించుకోవాలని చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) సుశీల కోరారు. మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘానికి నాబార్డు రూరల్ మార్ట్ పథకంలో భాగంగా అందించిన వాహనాన్ని శుక్రవారం ఆమె జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించే వివిధ రకాల కూరగాయలు, పండ్లు, మార్కెట్‌కు సరఫరా చేసేందుకు ఈ వాహనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మండలానికి చెందిన రైతులందరూ వాహనాన్ని వినియోగించుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీజీఎంలు శ్వేతాసింగ్, బొల్లి శ్రీనివాసులు, డీడీఎం ఎల్ చంద్రశేఖర్, ఏజీఎం రవిచైతన్య, చందర్‌రావు, యాకూబ్, భిక్షపతి, రాజిరెడ్డి, రాజు, మోహన్, వెంకటరెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు రెడ్‌క్రాస్ సంచార వైద్యశాల సేవలు



ఐనవోలు : రెడ్‌క్రాస్ సంచార వైద్యశాల ద్వారా కేంద్ర ప్రభుత్వ సహకారంతో వయోవృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఉచిత వైద్యసేవలు అందించనున్నట్లు రెడ్‌క్రాస్ హనుమకొండ శాఖ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ముల్కలగూడెంలో 60 ఏళ్లకుపైబడిన వృద్ధులకు రెడ్‌క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ ఆధ్వర్యంలో శుక్రవారం సంచార వాహన ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. డాక్టర్లు కిషన్‌రావు, మదన్‌మోహన్‌రావు, ప్రత్యేకాధికారి రఘుపతిరెడ్డి, కార్యదర్శి అనీస్, కారోబార్ వెంకటస్వామి, రెడ్‌క్రాస్ సిబ్బంది శివకుమార్, ఉపేందర్, అనిల్, నరసింహచారి, పోషాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజేందర్

చెన్నారావుపేట : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని ఎంపీపీ బాదావత్ విజేందర్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గోవిందరావు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆకాంక్షించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. స్థానిక వైద్యురాలు సరోజన మాట్లాడుతూ ఈనెల 20న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 19 ఏళ్లలోపు బాలలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేస్తామన్నారు. సమావేశంలో ఎల్లాయగూడెం ఎంపీటీసీ భూక్య రమాబాయి, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీఓ శ్రీధర్‌రాజు, ఎంఈఓ రత్నమాల, మిషన్ భగీరథ డీఈ ప్రదీప్‌కుమార్, పీఆర్ ఏఈ సత్యనారాయణ స్వామి, పశు వైద్యాధికారి మంజీలాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, రాధ, సూపరింటెండెంట్ దయాకర్ పాల్గొన్నారు.

బాధిత మహిళలకు ‘సఖి’తో సాంత్వన



మాట్లాడుతున్న కౌన్సిలర్ సుధ

చెన్నారావుపేట : గృహహింస, వరకట్న వేధింపులు, తదితర సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సఖి కేంద్రాలతో సాంత్వన లభిస్తుందని కౌన్సిలర్లు సుధ, నిర్మల తెలిపారు. మండలంలోని కోనాపురం, ఎల్లాయగూడెం గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సఖి కేంద్రంలో అందుతున్న సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడారు. సమాజంలో మహిళలు, బాలికలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి బాధితులకు రక్షణ కల్పించడంతోపాటు న్యాయ, ఇతర సాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వాలు మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సఖి కేంద్రం సేవలపై అవగాహన కల్పించారు. బాధిత మహిళలు, బాలికలు 181, 0879-3571832 నంబర్లకు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. సమావేశాల్లో వీఓఏ నాగరాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి భవిష్యత్‌కు పునాది



ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తున్న రంగారావు

నెక్కొండ : విద్యార్థుల భవిష్యత్‌కు పదో తరగతి పునాది లాంటిదని ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ టీం కన్వీనర్ రంగారావు తెలిపారు. మండల కేంద్రంలోని ఫాదర్ కొలంబో హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల రికార్డులు, ఇంటర్నల్ మార్కులను ఆయన ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి వార్షిక పరీక్షలు త్వరలో జరగనున్న నేపథ్యంలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ఇంటర్నల్ మార్కులు వేశారా అని పరిశీలించినట్లు చెప్పారు. విద్యార్థులకు ఇష్టారీతిన ఇంటర్నల్ మార్కులు వేస్తే వారి సామర్థ్యాలను తప్పుదోవ పట్టించినట్టవుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీం సభ్యులు రవీంద్రనాథ్, శ్రీనాథ్, ప్రిన్సిపాల్ బాలారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో అవినీతిపై విచారణ చేయాలి



పర్వతగిరి : మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయక్

పర్వతగిరి : మండల కేంద్రంలోని సొసైటీలో జరిగిన అవినీతిపై జిల్లాస్థాయి అధికారులు తక్షణమే విచారణ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువుల బస్తాల, వడ్ల కొనుగోలు, మొక్కజొన్నపై జరిగిన అవినీతికి చైర్మన్‌తోపాటు కొందరు సిబ్బంది కారకులని ఆరోపించారు. విచారణ చేపట్టి చైర్మన్, ఇతర బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు దుర్వినియోగమైన నిధులను ప్రభుత్వం రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు. సమావేశంలో ఆ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కూసం రాంచందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మానస, నాయకులు సువార్త, వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్, ధరావత్ వెంకన్న, మోహన్‌నాయక్, భాస్కర్ నాయక్, సంతోశ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి పీఏసీఎస్‌లో అవినీతి జరిగిందని ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులకు చర్యలు తీసుకోలేదని సొసైటీ వైస్ చైర్మన్ గుడిపెల్లి ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని తిమ్మంపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. సొసైటీ పరిధిలోని నాచినపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో గోదాములు నిర్మించాలని తీర్మానం చేయగా నాచినపల్లిలో మాత్రమే నిర్మించి తిమ్మంపేటలో బేస్‌మెంట్ లెవల్‌లో ఆపివేశారని తెలిపారు. పనులు పూర్తి చేయకుండానే బిల్లులు డ్రా చేసుకున్న అధ్యక్షునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు తప్పును కప్పి పుచ్చుకోవడానికి పాలకవర్గ సభ్యులను లొంగదీసుకుని అవినీతి జరగలేదని ఉన్నతాధికారులకు చెప్పించడం సిగ్గు చేటన్నారు. విచారణలో అవినీతి జరగలేదని తేలితే తాను పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. ఆయన వెంట డైరెక్టర్ నరహరి సునీత రాజ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి



ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

- ఫీల్డ్ ఫెసిలిటేటర్ కల్పన

శాయంపేట : రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఫీల్డ్ ఫెసిలిటేటర్ కల్పన సూచించారు. మండలంలోని సూరంపేట రామాలయ ఆవరణలో పంటసాగుపై శుక్రవారం నిర్వహించిన ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు నేలను కాపాడుకోవాలని, పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్ని నేల ఆకృతిని దెబ్బతీయకుండా తక్కువ దుక్కి పద్ధతి పాటించాలన్నారు. గడ్డిమందు వాడొద్దని, మల్చింగ్ పద్ధతి పాటించాలని, కొయ్యకాళ్లను కాల్చొద్దన్నారు. సేంద్రియ ఎరువులకి, జీవన ఎరువులకి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ పంట మార్పిడి చేయాలని అన్నారు. ప్రధాన పంటలతో పాటు అంతర పంటగా పప్పు దినుసులను సాగు చేయాలని, పచ్చిరొట్ట ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రసాయనిక ఎరువులను తగ్గించి, సహజ వనరులతో తయారు చేసుకునే కషాయాల వాడకాన్ని, సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. మహిళా సాధికారతలో భాగంగా ప్రజ్వల్ తరుపున మహిళా సంఘాలకు వర్మి కంపోస్ట్ బెడ్స్ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ పంట క్షేత్రాలను రక్షించుకుందామని గ్రామంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. నవయుగ సొసైటీ డైరెక్టర్ మాధవరెడ్డి, రైతులు రాంరెడ్డి, రాజు, రమేష్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274